# 277

"దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో.....
ఎదురు చూచుచుండెను" హెబ్రీ 11:10

పల్లవి:ఎదురు చూచెదము దృఢ పునాది గల పట్టణమునకై
దేవుడే దాని శిల్పి నిర్మాణకుడు
మన ముల్లసించెదము

1. ఆ నగరములో ప్రభు మహానీయుడు
స్తుతులకు పాత్రుడు తానే
దేవుడా పట్టణమందున గలడు - కదలదు ఎన్నటికిన్ ॥ఎదురు॥

2. ధృఢముగా నున్న దేవుని నగరుకు
చుట్టు ప్రాకారము గలదు
తన సింహాసనమందున గలదు రాజాధి రాజాయనే ॥ఎదురు॥

3. ప్రభు పట్టణమున నిత్య సంతోష
శాంతి విజయములు గలవు
నీతిమంతులు సదా స్తుతులు పాడెదరు ప్రభువారి తోడ నుండ

4. జయవంతులందరు ఆ నగరమున
నిత్యము నివసించెదరు
భూమి పునాదులు వేయకమునుపే వారికై సిద్ధపరచెన్ ॥ఎదురు॥

5. ప్రభు పట్టణము ప్రియమైనదియు
పరిశుద్ధముగా నుండు
వెళ్ళగోరినచో యేసునినమ్మి రక్షణ పొందుము ॥ఎదురు॥